ఆంధ్రజ్యోతి

andhrajyothy.com



ఆదిలాబాద్
జిల్లా వార్తలు

5

ఆదివారం 14 సెప్టెంబరు 2025



మాట్లాడుతున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు సెడ్మకి రామారావు

లంబాడీల ఎస్టీ హోదాను రద్దు చేయాలి : ఆదివాసీ పరిషత్

ఉట్నూర్, సెప్టెంబర్ 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అక్రమంగా లంబాడీలు పొందుతున్న ఎస్టీ హోదాను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని జిల్లా అధ్యక్షుడు సెడ్మాకి రామారావు డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఆదివాసీ నాయకులు మాజీ ఎంపీ సోయం బాపురావు, తెల్లం వెంకటరావులపై బంజారా నాయకులు లేనిపోని అవాకులు చవాకులు ఆరోపిస్తున్నారని ఇది సరైనది కాదన్నారు. 1970కి ముందు తెలంగాణలో లంబాడీలు లేరని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. జిల్లాలోని బేల మండలంలో 90 శాతం లంబాడీలు మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన వారే ఉన్నారని అన్నారు. భీమన్న, ఓమేష్, మోహన్, భీమ్రావు, కోసే రావు, బ్రహ్మనంద్, ముకుంద రావు, శంభు, ఇంద్రు, భీమ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి'

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సంక్షేమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణకుమార్ అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ అసోసియేషన్ జిల్లా నాల్గవ మహాసభలను స్థానిక యాదవ సంఘ భవనంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యల సాధనకు చేపట్టిన పోరాటాలు, భవిష్యత్ కార్యాచరణ, తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకళ, కన్యాకుమారి, ఛాయా, నాయకులున్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

అన్నదాతలను అన్ని విధాలా ఆదుకోవాలి : జోగు


ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): వాతావరణ పరిస్థితులతో అన్నదాతలు పడరాని పాట్లు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం వారికి కనీసం యూరియాను అందించే పరిస్థితిలో లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ఆక్షేపించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. రైతులకు అవసరమైన యూరియాను సరిగా పంపిణీ చేయలేకపోతున్నారని ధ్వజమెత్తారు. వరదలతో నష్టపోయిన వారికి పూర్తి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

- ప్రాణాలు కోల్పోతున్న పిల్లలు, యువకుల
- 25 ఏళ్ల నుంచి 40 వయస్కులే అధికం
- జిల్లాలో వరుసగా రోజుకో ఘటన
- మానసిక ఒత్తిడి, నిద్ర లేమి కారణం
- కొంప ముంచుతున్న ఆహారపు అలవాట్లు
- జీవనశైలిలో మార్పు చేసుకోవాలంటున్న వైద్యులు

హార్ట్ ఎటాక్

లయ తప్పుతున్న గుండె

సండే స్పెషల్ SUNDAY SPECIAL



పెద్ద వయస్సులో ఉన్న వారికి వచ్చే ఆకస్మిక గుండె నొప్పులు ప్రస్తుతం చిన్న పిల్లలకు సైతం రావడం ఆందోళన కలిగిస్తోంది. 25 ఏళ్ల నుంచి 40ఏళ్ల మధ్య వారికి గుండెపోటు కేసులు పెరుగుతున్నాయి. దీనికి ఆహారపు అలవాట్లే ముఖ్య కారణంగా తెలుస్తోంది. మానసిక ఒత్తిళ్లు, నిద్ర లేకపోవడం, కొలెస్ట్రాలు పెరగడం, ఉబకాయం, ఆల్కాహాల్, స్మోకింగ్, ఇతరత్ర కారణాలు చిన్న వయస్సులోనే గుండెపోటు వచ్చేందుకు కారణాలుగా వైద్యులు చెబుతున్నారు.

ఆదిలాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల క్రితం హన్మకొండలో 10వ తరగతి విద్యార్థి జయంత్ వర్ధన్ పాఠశాల ప్రాంగణంలో స్నేహితులతో మాట్లాడుతూ కుప్పకూలిపోవడానికి గుండెపోటు కారణమని వైద్యులు నిర్ధారించారు. కొన్నిరోజుల క్రితం కామారెడ్డిలో 14ఏళ్ల విద్యార్థిని గుండెపోటుతో మృతి చెందింది. హైదరాబాద్‌లోని ఉప్పల్ బగాయత్ ప్రాంతంలో 26ఏళ్ల యువకుడు బ్యాడ్మింటన్ కోర్ట్‌లో ఆకస్మికంగా కుప్పకూలాడు. నిజామాబాద్ జిల్లాలో నూ గత రెండు రోజులుగా వరుసగా గుండెపోటుతో ఓ జర్నలిస్ట్, న్యాయవాది నిల్చున్న చోటే గుండెపోటుకు గురై మృతిచెందిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇలా దేశవ్యాప్తంగా వందలాది మంది ఆకస్మిక గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్నా (మిగతా 6వ పేజీలో)

మానసిక ఒత్తిళ్ల కారణం



• సందీప్‌రావు, హృదయ వ్యాధి నిపుణుడు

చిన్న వయస్సులోనే గుండెపోటుకు గురికావడం చిన్నపిల్లలలో అయితే అది ఖచ్చితంగా మానసిక ఒత్తిడే. నిద్రలేమి, ఆహారపు అలవాట్లు కారణంగా భావించొచ్చు. కొలెస్ట్రాల్ పెరగడం, ఉబకాయం, మద్యపానం, దూమపానం కూడా కారణాలు. జంక్ ఫుడ్, ఫ్రై పదార్థాలు తినడంతో వచ్చే అవకాశం ఉంది.

ఆహార అలవాట్లు మార్చుకోవాలి



• అఖిల, డైటీషియన్

ఆహార అలవాట్లు మార్చుకోవడంతో గుండెపోటు నుంచి తప్పించుకోవచ్చు. ఆయిల్ ఫుడ్‌ను అవైడ్ చేయాలి. జంక్ ఫుడ్ తినొద్దు. మైదాతో పదార్థాలకు దూరంగా ఉండాలి. డ్రై ఫ్రూట్స్, తాజా పండ్లు తినడం చాలా మంచిది. వాల్ నట్స్, సన్‌ఫ్లవర్, ఫ్లోక్ సీడ్స్ తీసుకోవాలి. సమయానికి ఆహారం తీసుకోవాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చి రెండేళ్లకు దగ్గర పడుతున్నా.. ఎన్నికల హామీలు నేరవేరినట్లే కనిపించడం లేదంటున్నారు. ప్రధానంగా 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బోథ్ నియోజక వర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా మార్చడంతో పాటు డిగ్రీ కళాశాల ఏర్పాటు, కుప్టి ప్రాజెక్టు నిర్మాణం లాంటి పలు హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. అనుకున్నట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బోథ్ నియోజక వర్గ ప్రజలు రెవెన్యూ డివిజన్ పై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. కాని ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ పై స్పష్టత లేక పోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు.



• బోథ్ నియోజక వర్గ కేంద్రం

ఎన్నికల హామీలు... అమలయ్యేనా..?!

ఆదిలాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బోథ్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం, బీఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థి అనిల్‌జాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఎన్నికల హామీల అమలుకు కొంత ఇబ్బందికరంగా మారిందన్న టాక్ వినిపిస్తుంది.ఇప్పటికే పలుమార్లు ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అసెంబ్లీలో బోథ్ రెవెన్యూ డివిజన్ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ఏ మాత్రం కదలిక కనిపించడం లేదంటున్నారు.తెలంగాణ ఉద్యమంతో పాటు పలురకాల ఉద్యమాలను చేసిన ఘనత బోథ్ నియోజక వర్గానికి దక్కుతుంది. 2014 తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి జిల్లాలోనే బోథ్ నియోజక వర్గం నుంచి మాజీ ఎంపీ సోయం బాపురావ్ ఎమ్మెల్యేగా గెలిచి బోణి కొట్టడంతో టీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. అలాగే గత రెండేళ్ల క్రితం సోనాల గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు నిరాహర దీక్షలు, ఆందోళనలు చేపట్టారు. దీంతో గత ప్రభుత్వం దిగి వచ్చి సోనాల గ్రామాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేస్తూ గజిట్‌ను విడుదల చేసింది. ఎన్నో ఉద్యమాల చరిత్ర ఉన్న బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా మార్చాలని గత కొన్నేళ్లుగా డిమాండ్లు వినిపిస్తున్నాయి.

- బోథ్ రెవెన్యూ డివిజన్‌పై నియోజక వర్గ ప్రజల ఆశలు
- ఇన్‌చార్జ్ మంత్రి వ్యాఖ్యలపై రాజకీయ దుమారం
- స్వయాన ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా.. కనిపించని కదలిక
- డివిజన్ సాధన కోసం పోరాటాలకు సిద్ధమవుతున్న యువత

స్పష్టత కరువు

ఇటీవల జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లికృష్ణారావ్ బోథ్ నియోజక వర్గంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన మాటలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో దుమారం రేపుతున్నాయి. బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని స్థానిక ప్రజలు కోరగా మంత్రి ఇచ్చిన సమాధానంతో నియోజకవర్గ ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇన్‌చార్జీ మంత్రే స్పష్టమైన హామీ ఇవ్వలేనంటూ మాట్లాడడం.. కేవలం ప్రయత్నం మాత్రం చేస్తానని చెప్పడంతో రెవెన్యూ డివిజన్ ఆశలు ఆవిరవుతున్నాయి. మంత్రి వ్యాఖ్యలపై రాజకీయ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి వ్యాఖ్యలపై మీడియాలో వస్తున్న కథనాలకు స్వయాన మంత్రి స్పందించి సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నేరవేర్చాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్న ప్రభుత్వం నుంచి స్పష్టత రాకపోవడంతో అసంతృప్తి కనిపిస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోను బోథ్ రెవెన్యూ డివిజన్ కోసం నేతలు ఎన్నో ప్రయత్నాలు చేసిన ఫలితమే లేకుండా పోయింది.

ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా..

అసెంబ్లి ఎన్నికల సమయంలో పీసీసీ హోదాలో జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా బోథ్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై హామీ ఇచ్చిన అమలుకు మాత్రం నోచుకోవడం

(తరువాయి 6వ పేజీలో....)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కంది భేటీ



ముఖ్యమంత్రిని కలిసిన కంది శ్రీనివాస రెడ్డి

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి శనివారం మధ్యాహ్నం భేటీ అయ్యారు. జూబ్లిహిల్స్‌లోని సీఎం నివాసంలో కలిసిన కంది శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆదిలాబాద్ అభివృద్ధిపై తనకు ప్రత్యేక విజన్ ఉందని, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యపరంగా అన్ని రంగాల్లో ఆదిలాబాద్ ను ముందుకు తీసుకెళ్లే విజన్ డాక్యుమెంట్ త్వరలో ప్రకటిస్తామని సీఎం ఈ సందర్భంగా చెప్పారు. స్థానిక ఎన్నికల్లో మంచి విజయాలు సాధించాలని, ఆదిలాబాద్ జిల్లా పరిషత్ గెలవాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కందిని ఆదేశించారు. సిసిఐతో పాటు స్థానిక అంశాలపై వినతులు సమర్పించగా, సానుకూలంగా స్పందించారు. త్వరలో తాను ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వస్తానని సీఎం చెప్పారు.

మధుర తండాల అభివృద్ధికి కృషి : ఎంపీ

ఇంద్రవెల్లి, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): మధుర తండాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, తాండాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. శనివారం మండలంలోని జాలంతాండ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుర సమాజ్ పెద్దలు శాలువాలతో సన్మానం చేశారు. చిన్నారులు చేసిన సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ధర్మాన్ని కాపాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలన్నారు. అంతేకాకుండా ప్రపంచం ప్రధాని మోదీ వైపు చూస్తుందని అన్నారు. మధురసమాజ్ తాండలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి తనవంతుకృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పెళ్లి రాజు, మండల పార్టీ అధ్యక్షులు కేంద్రే బాలాజీ, ఖానాపూర్ అసెంబ్లీ కో కన్వీనర్ రాజలింగు, మాజీ జడ్పీటీసీ కనక తుకారం, జిల్లా నాయకులు అర్క ఖమ్ము, మారుతి దేవ్‌పూజే, దిలీప్, మోరే మండల నాయకులు కోన రాజేశ్వర్, కనక హనుమంత్ రావు, హెరే కుమ్ర అనిల్‌కుమార్, రాథోడ్ రాధిక, తదితరులు ఉన్నారు.



ఎంపీ గోడం నగేష్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించే వారిపై చర్యలు

● నకిలీ పత్రాలను సృష్టించి షూరిటీలు తయారు చేసిన వ్యక్తుల అరెస్ట్ ● వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఫోర్జరీ సంతకాలతో నకిలీ షూరిటీలు తయారు చేసిన కేసులో 8మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. నకిలీ షూరిటీలో ప్రభుత్వ అధికారి సంతకాలు ఫోర్జరీ చేసి డాక్యుమెంట్లను సృష్టించి వాటిని నిజమైనవనిగా కోర్టులో సబ్మిట్ చేశారని, వీటిని ఉపయోగించిన, లబ్ధి పొందిన, మధ్యవర్తిత్వం వహించిన 17 మందిపై ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో శనివారం మీడియా సమావేశంలో ఆయన పాల్గొని కేసు వివరాలను వెల్లడించారు. నకిలీ డాక్యుమెంట్లతో కోర్టును సైతం నిందితులు మోసం చేశారని తెలిపారు. నకిలీ షూరిటీలను ఉపయోగించి కోర్టు ద్వారా కొందరు నిందితులకు బెయిల్ మంజూరు చేయడంతో పాటు.. వాహనాలు, సెల్ ఫోన్‌ల రిలీజ్ కోసం వాడుకున్నారని పేర్కొన్నారు. ఇందులో ప్రధాన నిందితుడైన తలమడుగు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కాటిపెల్లి అభిలాష్ రెడ్డితో పాటు మరో ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. కొత్తూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి గీరవేని రాహుల్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కారోబార్‌గా పని చేస్తేహున్న అభిలాష్ రెడ్డి, మధ్యవర్తి సయ్యద్ ఇర్ఫాన్‌లు పంచాయతీ కార్యదర్శి సంతకాలను నకిలీగా సృష్టించారన్నారు. నకిలీ గృహ విలువ పత్రాలు, పన్ను రసీదులు తయారు చేసి కోర్టులో నేరస్తులకు బెయిల్ కోసం, కోర్టు నుంచి జప్తు చేయబడిన ప్రాపర్టీల రిలీజ్ కోసం షూరిటీ పత్రాలుగా సమర్పించినట్లు తేలిందని పేర్కొన్నారు. గంటి సత్తెన్న, మద్దెల అశోక్‌ల పేర్లను ఉపయోగించి న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారన్నారు. ప్రభుత్వ పత్రాలను నకిలీ చేయడం, కోర్టును తప్పుదారి పట్టించే చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయని స్పష్టం చేశారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పనిసరి అని హెచ్చరించారు. న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించే వారెవరైనా కఠినమైన శిక్షలకు గురవుతారని స్పష్టం చేశారు. పెద్దపెద్ద నేరాలు చేసే వారికి, మధ్యవర్తుల ద్వారా వచ్చే వారికి ప్రభుత్వ ఉద్యోగులు షూరిటీలు ఇచ్చి మోసపోకుండా ఉండాలని సూచించారు. షూరిటీ ఇచ్చిన నిందితులు పారిపోతే ఉద్యోగుల నుంచి డబ్బులను, ఆస్తిపత్రాలను జప్తు చేయబడుతుందని, కట్టని పక్షంలో ఆస్తుల స్వాధీనం లేదా.. చట్టపరమైన చర్యలుంటాయని తెలిపారు. సమావేశంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, సీఐ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

లోక్ అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారం

● జిల్లా న్యాయాధికారి ప్రభాకర్ రావు

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): రాజీ మార్గం ద్వార కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కటి వేదిక అని జిల్లా న్యాయాధికారి ప్రభాకర్ రావు అన్నారు. శనివారం జిల్లా కోర్ట్ ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీపడదగ్గ కేసులను పరిష్కరించి కక్షిదారులకు సంబంధిత పత్రాలను అందించారు. ఈ మేరకు జిల్లా న్యాయాధికారి మాట్లాడుతూ.. ప్రతీమూడు నెలలకు ఒకసారి నిర్వహించే లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వార కేసులను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అందరి సహకారంతో అత్యధిక కేసులను పరిష్కరించగలుగుతున్నామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

● రాజీమార్గంతో సమయం వృధా కాదు

బోథ్: రాజీమార్గం ద్వారానే కేసులను పరిష్కరించుకుంటే సమయం వృధా కాకుండా ఉంటుంది. జిల్లా న్యాయాధికారి ప్రభాకర్ రావు పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవనం పనులను పరిశీలించారు. ఆయన వెంట జూనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీస్ చైర్మన్ సందీప్ ఉన్నారు. లోక్ అదాలత్‌లో 34 క్రిమినల్ కేసులు, సిగిల్ తర్వాత ఒక కేసు నేరం ఒప్పుకోవడం ద్వారా 22 కేసులు, 60 ఎక్సైజ్ కేసులు, 429 ఎస్‌టిసి పరిష్కరించారు. అలాగే బ్యాంకు తగాదాలలో ఎస్బీఐకి చెందిన 32 కేసులు పరిష్కరించి రూ.46 లక్షలు రికవరీ చేశారు. అసిస్టెంట్ పబ్లిక్ కాచిగూడ హెచ్ శ్రీధర్, లోక్ అదాలత్ బెంజ్ మెంబర్లు ఆడెపు హరీష్, గంగాసాగర్ న్యాయవాదులు కేంద్రీ కక్షిదారులు పాల్గొన్నారు.



పరిష్కారమైన కేసుల పత్రాలను కక్షిదారులకు అందజేస్తున్న జిల్లా న్యాయాధికారి ప్రభాకర్ రావు

గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

జైనథ్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): నియోజక వర్గంలోని ఆయా గ్రామాలలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన జైనథ్ గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణానికి ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ.46లక్షలను ఎమ్మెల్యే పాయల శంకర్ మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జైనథ్ మండల గ్రామ బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో బీజేపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జి.సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ప్రతాప్ యాదవ్, బీజేపీ జిల్లా కార్యదర్శి రమేష్‌రెడ్డి, ఆదిలాబాద్ అసెంబ్లీ కన్వీనర్ బోయర్‌విజయ్, తదితరులున్నారు.



ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్‌ను సన్మానిస్తున్న జైనథ్ గ్రామ బీజేపీ నాయకులు

● ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలోకి చేరికలు

ఆదిలాబాద్ టౌన్: కేంద్రంలోని మోదీ ప్రభుత్వ నాయకత్వాన్ని సమర్థించేలా వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం బేల మండలంలోని మసాలా(కే), దుబ్బా గూడ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరారు.

లిఫ్ట్‌లో ఇరుక్కున్న వృద్ధురాలు

● అతి కష్టమ్మీద బయటకు తీసిన రిమ్స్ సిబ్బంది

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి) : రిమ్స్ ఆసుపత్రిలో లిఫ్టుల నిర్వహణ సరిగా లేక రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. తాజాగా శనివారం సాంకేతిక సమస్య తలెత్తడంతో లిఫ్ట్ మధ్యలోనే ఆగిపోయిన ఘటన చోటు చేసుకుంది. చికిత్స కోసం వచ్చిన ఓ వృద్ధురాలు లిఫ్ట్ లో ఇరుక్కుని భయందోలనకు గురయ్యారు. గమనించిన సిబ్బంది అప్రమత్తమై గ్రిల్స్ ను తొలగించడంతో లిఫ్ట్ నుంచి వృద్ధురాలిని బయటకు తీయగలిగారు. అతి కష్టం మీద ఈ ప్రక్రియ పూర్తి చేశారు. లిఫ్ట్ లు మొరాయిస్తుండడంతో రోగులు, వారి సహాయకులకు ఇక్కట్లు తప్పడం లేదు. లిఫ్ట్ ల నిర్వహణ సరిగా లేకపోవడం కారణంగా పై అంతస్తులకు వెళ్లాలంటే రోగులు తీవ్ర ఇబ్బందులు పడతున్నారు. వెంటనే వాటిని సరిచేయాలని, పనితీరు మెరుగుపర్చాలని కోరుతున్నారు.



వృద్ధురాలిని బయటకు తీస్తున్న సిబ్బంది

ప్రజల సమస్యలు పరిష్కరిస్తా

ఉట్నూర్, సెప్టెంబర్ 13(ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కరించడానికి గ్రామాలతో పాటు ఉట్నూరు పట్టణంలోని వీధులలో పర్యటించడం జరుగుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన ప్రాంతాలను పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అదేవిధంగా ఇల్లు నష్టపోయిన వారు వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, మురికికాలువలపై స్లాబులు నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల సమస్యలు నేరుగా మధ్యవర్తులు లేకుండా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా.. తాను స్థానికంగానే ఉండడంవల్ల ప్రజలు తన వద్దకు ఎప్పుడైన సమస్యలు తెలుపవచ్చు అన్నారు. ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బిరుదుల లాజర్, నాయకులు కొల్లూరు స్వామి, జిల్లా పెళ్లి రాజన్న నాతరి చంద్రకళ, లింగంపల్లి శ్యామల, చిప్పకుర్తి పద్మ, తదితరులు పాల్గొన్నారు.



శాంతినగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

కరంజి(టి)లో కూలిన ఇల్లు

భీంపూర్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని కరంజి(టి)లో దేరడ్డి వామన్ అనే రైతుకి చెందిన ఇల్లు పైకప్పు శనివారం కూలింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

నిబంధనలు ఉల్లంఘించిన నేతలపై కేసు

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఇటీవల కలెక్టరేట్ భవనం పైఅంతస్తు కుప్పకూలిన నేపథ్యంలో అక్కడికి వెళ్లేందుకు అనుమతులు లేనప్పటికి కొందరు బీఆర్ఎస్ నేతలు హెల్మెట్లు ధరించి నిరసన వ్యక్తం చేశారని, వారిపై కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ సీఐ కే.నాగరాజు తెలిపారు. ప్రమాదకరంగా కూలి ఉన్న ప్రాంతాన్ని నిషేధిత ప్రాంతంగా అధికారులు ప్రకటించారన్నారు. అక్కడకు వెళ్లవద్దని అధికారులు చెప్పినా పలువురు నాయకులు వెళ్లి నిబంధనలు ఉల్లంఘించారన్నారు. దీంతో వారందరిపై కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు.

ఆదర్శ పాఠశాలలో చొరబడ్డ యువకులు

● సీఐతో పాటు మండల విద్యాధికారి విచారణ

బోథ్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బోత్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల హాస్టల్‌లో గత మూడు రోజుల క్రితం ముగ్గురు యువకులు హాస్టల్‌లోకి ప్రవేశించారు. దీంతో శనివారం బోథ్ సీఐ వెంకటేశ్వరరావు ఎస్సై శ్రీసాయిలతో పాటు మండల విద్యాధికారి మహమ్మద్ హుస్సేన్లు జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు. శనివారం ఉదయం ఆదర్శ పాఠశాలకు వెళ్లి జరిగిన విషయంపై సీఐ ఆరా తీశారు. అంతేగాక అందులో విధులు నిర్వహిస్తున్న కేర్ టేకర్‌ను ఈ విషయమై విచారించినట్లు సమాచారం. అంతేగాక హాస్టల్‌లో చదువుతున్న ఆడపిల్లల వద్ద లభించిన సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారుల విచారణలో తేలింది. అంతేగాక యువకులు చొరబడిన అనంతరం వీడియోలు తీసినట్లు అధికారులకు తేటతెల్లమైంది. దీంతో అందుకు సంబంధించిన సెల్‌ఫోన్లను తీసుకురావాలని సీఐ సంబంధిత హాస్టల్ సిబ్బందికి ఆదేశించినట్లు తెలిసింది. రాత్రి పూట యువకులు హాస్టల్‌లోకి ఏ విధంగా ప్రవేశించారు వారికి సహకరించింది ఎవరు? ఆ సమయంలో సిబ్బంది లేరా? అనే విషయాలపై అధికారులు లోతుగా పరిశీలిస్తున్నారు. యువకులు ప్రవేశించిన విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై జిల్లా స్థాయి అధికారులు ఆగ్రహంగా ఉన్నట్లు తెలిసింది. అయితే స్థానిక మండల విద్యాధికారి కూడా జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు విచారణకు వెళ్లారు. హాస్టల్లో ఉన్న వసతులను పరిశీలించి విద్యార్థులకు ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక విద్యార్థుల సంఖ్యతో పాటు హాస్టల్లో ఉంటున్న విద్యార్థుల వివరాలు వారికున్న వసతులు ఏమిటనేది పులకరించి తెలపాలని సంబంధిత ప్రిన్సిపల్ అనురాధను కోరడం జరిగింది.

సీపీఐ ఆధ్వర్యంలో వారోత్సవాలు

బోథ్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు బారే భాగిర్త సీపీఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూమికోసం ఆనాటి నుంచి ఈనాటి వరకు ఉద్యమాలు కొనసాగుతూనే ఉన్నాయని, ఇప్పటికీ ఉపాధి కోసం ఎంతోమంది పేదలు అల్లాడుతున్నారు. మండల కార్యదర్శి నరేష్, సిపిఐ సీనియర్ నాయకులు గోవర్ధన్, మండల కార్యదర్శి ఎం. నరేష్, భోజన్న, దాస్, గోదావరి, మున్షిప్ బీడీ కార్మికులు, టేకేదారులు రాము, సంతోష్, నవీన్, తదితరులు ఉన్నారు.

దోమల నివారణ మందు పిచికారీ

ఉట్నూర్, సెప్టెంబర్ 13(ఆంధ్రజ్యోతి): దోమల నివారణ కోసం ఉట్నూరు మేజర్ గ్రామ పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో మురికి కాలువలో బయోటెక్ స్ప్రేను ప్రారంభించారు. శనివారం మండల కేంద్రంలోని ఐబి ప్రాంతంలో మురికికాలువల్లో స్ప్రే కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలోని అన్ని వార్డులలో దోమలు నివారించడం ద్వారా అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రత్యేక అధికారి ప్రభాకర్ రావు, కార్యదర్శి శంకర్‌లు తెలిపారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

నార్నూర్ రూరల్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ గిరిజన మండలాల్లో అడ్డు అదుపు లేకుండా ఇసుక అక్రమ రవాణా యదేచగా జరుగుతుంది. వాస్తవానికి ప్రభుత్వ పరంగా ఎటువంటి ఇసుక రీచ్‌లు లేవు అయిన మండలంలోని ఉమ్రి వాగులా కెళ్లి రాత్రి పగలు ఇలా ట్రాక్టర్ ద్వారా అక్రమంగా తికువెళ్తున్నారు. ప్రైవేట్ ఇతరత్రా నిర్మాణాలకు ఇసుక సరఫరా చేయాలంటే ఫారెస్ట్, రెవెన్యూ, పంచాయతీ అధికారుల అనుమతులు తప్పనిసరి. ఇవ్వన్నీ ఏమీ లేకుండా ఇసుక అక్రమార్కులు ఇవేమీ పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని ఇష్టారాజ్యంగా తరలించకు పోతున్నారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.దిని బట్టి చూస్తే అధికారుల పనితీరు ఎలా ఉంది అనేది అర్థం ఔతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి చర్యలు చెప్పటాలి అని ప్రాంత వాసులు కోరుతున్నారు.

ఉమ్రి వాగులో నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారిలా...



బోథ్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందిపై అర్ధరాత్రి దాడి

● సేవలు నిలిపివేసిన వైద్యులు, సిబ్బంది

బోథ్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): బోథ్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం అర్ధరాత్రి వైద్య సిబ్బందిపైన రోగుల తరఫున వచ్చినవారు దాడికి పాల్పడడంతో శనివారం ఉదయం నుంచి వైద్య సేవలను నిలిపివేశారు. హాస్పిటల్ ఎదుట ఆందోళన చేపట్టి తమకు రక్షణ ఉంటేనే విధులు నిర్వహిస్తామని లేకుంటే నిధులు నిర్వహించమని పేర్కొన్నారు. అంతేగాక రాత్రిపూట వచ్చిన వారు తీవ్రంగా దుర్భాషలవడంతో పాటు దాడికి పాల్పడ్డారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య సేవలు నిలిచిపోవడంతో మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు రోగులు గురయ్యారు. మరోవైపు విషయాన్ని తెలుసుకున్న స్థానిక సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై శ్రీ సాయిలు ఆసుపత్రి వద్దకు చేరుకొని జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు. రాత్రిపూట ఉన్న డ్యూటీ డాక్టర్ మిదిలేష్ మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవల కోసం వచ్చిన మహిళ తీవ్రంగా వాంతులకు గురైందని ఆమెను ఆదిలాబాద్ ఆసుపత్రికి పంపించడం జరిగిందన్నారు. అయితే స్థానికంగా వైద్యానికి అవసరమైన పరికరాలు లేకపోవడంతో మరింత మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ ఆసుపత్రికి పంపించిన వైద్యులు తెలుపుతున్నారు. అయితే ఈ విషయమై స్థానిక ఆసుపత్రి సూపరింటెండెంట్ కే రవికుమార్ మాట్లాడుతూ గతంలో ఇలాగే దాడులు జరిగాయని ఎంతోమంది దుర్భాషలాడుతూ ఉన్నారన్నారు. ఇకపైన తాము రాత్రిపూట పోలీసులు ఉంటేనే విధులు నిర్వహిస్తామని లేకుంటే లేదని పేర్కొన్నారు. ఏది ఏమైనా స్థానిక పోలీస్ అధికారుల చొరవ నాయకుల కృషితో వైద్య సేవలు ప్రారంభమయ్యాయి.



బోథ్ ఆసుపత్రి బయట ఆందోళన చేస్తున్న వైద్యులు, సిబ్బంది

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నేరడిగొండ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లఖంపూర్ జి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మడావి బాపురావ్ తల్లి మృతి చెందగా శనివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అంతకు ముందు బొండిడి గ్రామానికి చెందిన ఆడే అశోక్ ఇటీవల క్యాన్సర్ చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారిని పరామర్శించి రూ.పది వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట మాజీ ఎంపీపీలు రాథోడ్ సజన్, తుల శ్రీనివాస్, నాయకులు దేవేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఆడే కైలాష్, ఆత్మారామ్, తదితరులున్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

భీంపూర్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చేయూతలో భాగంగా శనివారం భీంపూర్ మండలం మారుమూల ప్రాంతాలైన కరంజి టి, గుబ్డి గ్రామాలలో సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి మండల విద్యాధికారి రాధ కృష్ణ రెడ్డితో కలిసి పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, నోటు బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మౌనిష్ రెడ్డికి గ్రామస్థులు, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోచ్చన్న, జాకీర్, గన్ శ్యాం, గంగసాగర్, మహేష్, సుమన్, గ్రామ పెద్దలు కోడి మేల దేవరెడ్డి, కాల్బప్ యాదవ్, లస్మన్న, ఇస్తారీ, నవీన్ రెడ్డి, నవీన్, గణేష్ తదితరున్నారు.

'ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి'

నేరడిగొండ, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): కూమారి గ్రామంలో వృద్ధులతో, వితంతువులతో పెన్షన్ దారులతో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రాజేశ్వర్ మాదిగ ఆధ్వర్యంలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరైన సందే కార్తీక్ మాదిగ ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మాట్లాడుతూ అనేక అంశాలపై మాట్లాడుతున్న ముఖ్యమంత్రికి పెన్షన్లు ఇవ్వడానికి చేతులు రావడం లేదా అని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15న తహసీల్దార్ కార్యాలయం ముట్టడి విజయవంతం కోసం అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, తదితరులున్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం : గోక

తలమడుగు, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): పేద ప్రజలకు ఖరీదైన కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు విడుదల చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కజ్జర్ల గ్రామానికి చెందిన నిమ్మల చినబాయి మూత్రపిండాల వ్యాధితో సర్జరీ చేసుకోవడంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.55 వేల చెక్కును మాజీ జడ్పీటీసీతో పాటు బి. బాబన్నలు అందించారు. ఈ సందర్భంగా గణేష్ రెడ్డి మాట్లాడారు.

ఎన్నికల హామీలు.. అమలయ్యేనా?!

(5వ పేజీ తరువాయి...)

లేదు. ఎన్నికల ప్రచారం సందర్భంగా బోథ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సభా వేదిక పై నుంచే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా మార్చుతామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లకు దగ్గర పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ఊసెత్తక పోవడంతో పలు అనుమానాలకు దారి తీస్తుంది. అలాగే మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలతో పాటు కుప్టి ప్రాజెక్టు నిర్మాణం, 44వ జాతీయ రహదారి నుంచి బోథ్ మండల కేంద్రం వరకు 4 వరుసల రహదారి నిర్మిస్తామని ప్రకటించారు. ఇందులో ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ నేరవేరక పోవడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆందోళనలకు సిద్ధమవుతున్న యువత

బోథ్ రెవెన్యూ డివిజన్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ పెద్దలు, పలువురు కాంగ్రెస్ నేతల దృష్టికి తీసుకెళ్లిన ఆశించిన స్పందన కనిపించడం లేదంటున్నారు. ప్రభుత్వం స్పందించకుంటే పోరాటాలతోనే రెవెన్యూ డివిజన్‌ను సాధించుకుంటామని ఉద్యోగ సంఘాల నేతలు, కుల సంఘాలు, యువత ధీమా వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలోను బోథ్ నియోజక వర్గంలో ఎన్నో పోరాటాలు,ఆందోళనలు చేశారు.ఉద్యమాలకు పురిటిగడ్డగా మారిన బోథ్ మరో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

హార్ట్ ఎటాక్

(5వ పేజీ తరువాయి...)

మృతి చెందిన ఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. శుక్రవారం మధ్యప్రదేశ్‌లో ఆర్మీలో వైద్యుడిగా సేవలు అందిస్తున్న మేజర్ విజయ్‌కుమార్ కూర్చున్న చోటే కారులోనే గుండెపోటుకు గురై మృతి చెందాడు. చెన్నైలోనూ ఓ కార్డియాలజిస్ట్ గుండెపోటుతో మృతి చెందాడు. ఇలా సెలబ్రేటీలు, క్రీడాకారులు మొదలుకొని సామాన్యుల వరకు ఆకస్మికంగా గుండెపోటుకు గురవుతూ మరణిస్తున్న ఘటనలతో అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

అనేక కారణాలు..

అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, అధికంగా ఫాస్ట్‌ఫుడ్, ప్రాసెస్ట్ ఫుడ్, ఆయిల్ ఫుడ్‌లు చిన్న వయస్సులోనే గుండెపోటుకు కారణాలు అవుతున్నాయి. ఆధునిక జీవనశైలిలో శారీరక కదలికలు లేకపోవడం, వ్యాయామాలు చేయకపోవడం, ఎక్కువ సేపు కూర్చునే ఉండటం వంటి అలవాట్లు గుండెపోటుకు గురయ్యే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. చిన్నపిల్లల్లో ముఖ్యంగా మానసిక ఒత్తిడి, చదువుల ఒత్తిడి, ఉద్యోగాల పోటీ, ఆర్థిక సమస్యలు ప్రధాన కారణంగా ఉంటున్నాయి. యువతలో గుండెపోటుకు మద్యపానం, దూమపానం అధికంగా తీసుకోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. మధుమేహం కూడా గుండెపోటుకు కారణంగా వైద్యులు చెబుతున్నారు.

నివారణ మార్గాలు..

నిపుణుల సూచనల ప్రకారం యువత జీవనశైలిలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రోజువారి వ్యాయామంతో పాటు తాజా పండ్లు, జ్యూస్‌లు, కూరగాయలు తీసుకోవడం వల్ల గుండెపోటు నుంచి రక్షణ పొందవచ్చు. దూమపానం, మద్యపానం పూర్తిగా మానేయడంతో పాటు వ్యాయామం, యోగా, ధ్యానం చేయాలి. 25ఏళ్లు దాటిన ప్రతీఒక్కరు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం మంచిది. నిత్యం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

విద్యార్థుల క్షేత్రస్థాయి ప్రత్యక్ష పాఠాలు

బజార్‌హత్నూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ విద్యార్థులకు శనివారం క్షేత్రస్థాయిలో పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా గ్రామం పక్కనున్న పత్తి, సోయా, మొక్కజొన్న పంటలను ప్రత్యక్షంగా చూపిస్తూ బోధించారు. పంటలు వేసే విధానం, పంటల సస్యరక్షణ చర్యలు, రైతుల కష్టాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.

సీజనల్ వ్యాధుల నుంచి అప్రమత్తంగా ఉండాలి

కడెం, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కడెం మండలంలోని కన్నాపూర్ గ్రామ పంచాయతీలోని వకీల్‌నగర్‌లో శనివారం చాణక్య ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ డ్రై డే పాటించాలని, దోమ తెరలు వాడాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సతీష్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కుంటాల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కుంటాలలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురష్కరించుకొని మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులలు అందుకున్న ఉపాధ్యాయులను శనివారం మండల కేంద్రం కుంటాలలోని స్థానిక రైతు వేదికలో సన్మానించారు. సందర్భంగా ఎంఈవో ముత్యం మాట్లాడుతూ నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమైందని, ఉపాధ్యాయులు ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదగడంతో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోగొట్టుకున్న డబ్బులను తిరిగి అందజేసిన పోలీసు అధికారులు

నర్సాపూర్(జి), సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కుస్లి గ్రామానికి చెందిన సూర భోజన్న అనే వ్యక్తి శనివారం రోజున పని నిమిత్తం నిర్మల్ వెళ్లారు. అక్కడ బస్టాండ్ వద్ద ఆయన తన వద్ద ఉన్న రూ. 10 వేలను పోగొట్టుకున్నారు. డబ్బులు పోగొట్టుకున్న భోజన్న కంగారు పడుతున్న సమయంలో, అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డు రమాదేవి, ఏఎస్సై దేవేందర్‌కు ఆ డబ్బులు కనిపించాయి. అవి ఎవరివో తెలియకపోయినా నిజాయితీతో ఆ డబ్బులను తీసుకుని తమ అధికారులకు సమాచారం అందించారు. పోగొట్టుకున్న డబ్బుల గురించి తెలిసిన భోజన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి జరిగిన విషయాన్ని వివరించగా, పోలీసులు పూర్తి విచారణ జరిపి, అవి భోజన్నవి అని నిర్ధారించుకున్న తరువాత అందజేశారు. హోంగార్డు రమాదేవి, ఏఎస్సై దేవేందర్‌లను ప్రజలు, తోటి అధికారులు ప్రశంసించారు.

యూరియాను పంపిణీ చేయడంలో విఫలం

ఖానాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రైతులకు సరిపడా యూరియాను పంపిణీ చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నానో యూరియాను ప్రోత్సహించడం కోసం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రోజుల తరబడి లైన్‌లో నిలబడి అలసిపోయినా ప్రస్తుతం యూరియా దొరికే పరిస్థితి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగానే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పదించి యూరియా కొరతను లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.

బ్యాంకులో రూ.48 లక్షల మోసం

● పక్క మండలంలో బ్యాంక్ సిబ్బంది, అప్రైజర్ కుమ్మక్కు?

నర్సాపూర్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): నర్సాపూర్ ఎస్‌బీఐ బ్యాంకులో రూ. 48 లక్షల భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ఈ మోసంలో ప్రధాన నిందితుడు అప్రైజర్ ప్రశాంత్ అనే వ్యక్తి, అతనికి కొంతమంది బ్యాంకు సిబ్బంది సహకరించారని తెలుస్తోంది.

మోసం జరిగిన తీరు

ప్రశాంత్ సుమారు 20 మంది అమాయకులను నమ్మించి, వారి పాత బంగారాన్ని రెన్యూవల్ చేస్తున్న సమయంలో, తన పేరుపై లోన్ లేనందున వారి అకౌంట్లలో తన బంగారాన్ని కూడా కలిపి లోన్ తీసుకోవాలని సూచించాడు. ఈ పద్ధతికి బ్యాంకు సిబ్బంది కూడా సహకరించారని సమాచారం. లోన్ మంజూరై ప్రజల ఖాతాలోకి డబ్బులు జమ కాగానే, ఆ డబ్బులను ప్రశాంత్ వారి నుంచి తీసుకున్నాడు.

సెలవు రోజున రహస్య సమావేశం

ఈరోజు బ్యాంకు సెలవు కావడంతో, బ్యాంకు సిబ్బంది, ప్రశాంత్ పక్క మండలంలో దాదాపు 10 కిలోమీటర్ల దూరంలో రహస్యంగా కలుసుకున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. రహస్య సమావేశం ఈ మోసంలో వారి మధ్య ఉన్న సంబంధాన్ని బలపరుస్తున్నాయి.

ఆడిట్‌లో బయటపడిన నిజాలు

ఇటీవల జరిగిన ఆడిట్‌లో, 20 మంది ఖాతాదారులను ఫోన్ ద్వారా సంప్రదించగా, కేవలం 8 మంది మాత్రమే లోన్ కట్టినట్లు తెలిపారు. మిగిలిన 12 మంది లోన్ కట్టలేదని తేలింది. దీంతో బ్యాంకు అధికారులు వారిని పిలిపించి, లోన్ మొత్తం తామే కడతామని ఒప్పించారు. ఈ మోసంలో బ్యాంకుకు సుమారు రూ. 48 లక్షల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఈ మోసంలో బ్యాంకు సిబ్బంది పాత్రపై అనుమానాలు బలపడుతున్నాయి. గోల్డ్ లోన్‌లను మంజూరు చేసేటప్పుడు నాణ్యతను తనిఖీ చేసే సిబ్బందితో ప్రశాంత్ కుమ్మక్కయ్యారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపితేనే అసలు నిజాలు బయటపడతాయని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుత మేనేజర్‌తో పాటు గతంలో పనిచేసిన మేనేజర్ పైనా విచారణ చేపట్టాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఆడిట్ అధికారులు మిగిలిన 12 మందికి కూడా లోన్ కట్టాలని, లేకపోతే కేసులు పెడతామని హెచ్చరించినట్లు సమాచారం.

ఈ మొత్తం వ్యవహారంలో ప్రశాంత్, బ్యాంకు సిబ్బంది మధ్య ఉన్న సంబంధంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపితే మరిన్ని వివరాలు వెలుగులోకి వస్తాయి.

మెడికల్ కిట్ల పంపిణీ

ఖానాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు వెన్నం అంజయ్య ఆధ్వర్యంలో శనివారం ఉచితంగా మెడికల్ కిట్లను అందజేశారు. 6వ తరగతి చదువుతున్న 70 మంది విద్యార్థులకు మెడికల్ కిట్లతో పాటు 38 మంది బాలికలకు పాఠశాలకు ఉపయోగించే రిబ్బన్స్‌ను ఉచితంగా అందజేశారు. విద్యార్థులకు మెడికల్ కిట్లను పంపిణీ చేసిన వెన్నం అంజయ్యను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, కుర్ర శేఖర్, తొంటి శంకర్, షేక్ ఇమ్రాన్, లక్ష్మణ్ రావు, రాపర్తి కిషన్ ప్రసాద్, బి. రవి కుమార్, తదితరులున్నారు.

ఎల్ఐసీ యూనియన్ భవన నిర్మాణానికి నిధులు

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలో ఎల్ఐసీ యూనియన్ భవన నిర్మాణానికి ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా రూ. 5 లక్షలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంజూరు చేశారు. సంబంధిత ప్రొసీడింగ్ పత్రాన్ని యూనియన్ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. నిధులను మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి యూనియన్ సభ్యులు శాలువాతో సత్కరించారు.

సేవా పక్షం కార్యక్రమాలు

నర్సాపూర్(జి), సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా నిర్వహించే 'సేవా పక్షం' కార్యక్రమాలను నర్సాపూర్ మండలంలో ఘనంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బర్కుంట నరేందర్ పిలుపునిచ్చారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 వరకు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీ ఆదేశాల మేరకు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. మండల కేంద్రంలో జరిగిన సేవా పక్షం కార్యశాలలో నరేందర్ మాట్లాడుతూ... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ దేశాలకు భారత్‌ను ఆదర్శంగా నిలిపారని కొనియాడారు. ఆయన జన్మదిన వేడుకలను పండుగలా జరుపుకోవాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని, పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ పథకాలను వివరించాలని సూచించారు. ఈ కార్యశాలలో జిల్లా కార్యదర్శి రాజేందర్, ప్రధాన కార్యదర్శి మహిపాల్, మండల నాయకులు అర్జున్ సింగ్, చందు గౌడ్, దత్తురాం, ప్రవీణ్ పటేల్, సాయన్న, నరేష్, గంగాధర్, హన్మాండ్లు, విజయ్, నారాయణ, ప్రవీణ్, చరణ్, సంతోష్, రాకేష్, గణేష్, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి సేవా కార్యక్రమాల విజయవంతానికి కృషి చేయాలని వారు ప్రతిజ్ఞ బూనారు.



మాట్లాడుతున్న బీజేపీ మండల అధ్యక్షుడు



సమావేశంలో మాట్లాడుతున్న మార గంగారెడ్డి

సోన్ : సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు 17 నరేంద్ర మోదీ జన్మదినం నుంచి అక్టోబరు 2 గాంధీ జయంతి వరకు సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని బీజేపీ మండల అధ్యక్షులు మార గంగారెడ్డి తెలిపారు. మండల కార్యశాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ముత్కపల్లి నరేష్, బోనగిరి నర్సయ్య, దాసరి శ్రీనివాస్, వెంకట్ నర్సయ్య, పత్తి రాజు, సుంకరి సాయి పాల్గొన్నారు.

కుంటాల : ప్రధాన మంత్రి నరేంద్రమోడి పుట్టిన రోజు ఈ నెల 17వ తేదిన సందర్భంగా ఆ నాటి నుండి అక్టోబర్ 2వ తేది వరకు భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం పలు మండల కేంద్రాలలో నిర్వహించే భోయే కార్యక్రమాల్లో భాగంగా శనివారం మండల కేంద్రం కుంటాలలో సేవా పక్వాడ్ మండల కార్యశాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుమన్ హాజరుకాగా మండల అధ్యక్షులు పసుల నవీన్, మాజీ ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట రవి, తదితరులున్నారు.

భైంసా: ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పార్టీ ఆధ్వర్యంలో పక్షం రోజుల పాటు విశిష్టమైన సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లుగా బీజేపీ భైంసా పట్టణ అధ్యక్షులు రావుల రాము వెల్లడించారు. శనివారం స్థానిక ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో పార్టీ ప్రతినిధులు, ప్రధాన శ్రేణులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అధిష్టానం ఆదేశాల మేరకు పక్షం రోజుల పాటు మున్సిపల్ కేంద్రమైన భైంసాలో పలు కార్యక్రమాలను చేపట్టనున్నట్లుగా పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్, రక్తదాన, ఆరోగ్య శిబిరాల నిర్వహణ, వృక్షారోపణ, పేదలకు ఆహారం పంపిణీలతో పాటు పలు సేవా కార్యక్రమాలను చేపడుతామని పేర్కొన్నారు. మోదీ నాయకత్వం, లోకాభివృద్ధికి మార్గదర్శకమైన రీతిలో సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లుగా వెల్లడించారు. ఇందులో కార్యక్రమ కన్వీనర్ ముల్లావార్ అనిల్, కోకన్వీనర్ చర్ల సుభాష్, బండారి దిలీప్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దగ్గే శ్రీకాంత్, రావుల పోశెట్టి, గౌతం పింగ్లే, గాలి రాజన్న, భూకిరణ్, కాసరోల్ల ప్రవీణ్, పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబసభ్యులకు పరామర్శ

లక్ష్మణచాంద, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ సుక్కు ముత్తన్న (62) అంత్యక్రియలకు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కూచా డిశ్రీహరి రావులు శనివారం హాజరయ్యారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. సుక్కు ముత్తన్న దీర్ఘకాలంగా బీపీ, షుగర్ వ్యాధులతో బాధపడుతున్నాడు. మూడు రోజుల క్రితం బీపీ తక్కువ కావటంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి శుక్రవారం ఉదయం మరణించాడు. లండన్‌లో ఉంటున్న ఆయన కుమార్తె - అల్లుడు రావడంతో శనివారం అంత్యక్రియలు పూర్తి చేశారు. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో వచ్చి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ఆలయాల్లో చోరీ

లక్ష్మణచాంద, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మల్లాపూర్‌లో గల ఆలయాల్లో దొంగలు పడి పలు వస్తువులను చోరీచేసినట్లు గ్రామస్థులు శనివారం సోషల్‌మీడియా ద్వారా తమ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా గల శివాలయంలో ఉన్నటువంటి ఎంప్లీఫైర్ (లౌడ్ స్పీకర్ ఆడియో ప్లేయర్)ను, హనుమాన్ మందిరంలో గల వెండి కన్నును చోరీ చేసినట్లు వారు పేర్కొన్నారు.

ఫొటో న్యూస్

కూలుతున్న భవనాలు.. గాలిలో పిల్లల ప్రాణాలు



శిథిలావస్థకు చేరిన పురాతన భవనంలో భోజనం చేస్తున్న విద్యార్థులు



గోడలు పాకురు తేలి కూలేందుకు సిద్ధంగా కనిపిస్తున్న భవనం

ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో పా త భవనాల్లో ఉంటున్న వారి పరిస్థితి గాలిలో దీపంగా మా రింది. కలెక్ట రేట్ కార్యాలయంపై అంతస్తు కూలడంతో జిల్లలో ఆ విషయం చర్చకు దారి తీసింది. ఇదే సమయంలో పట్టణ నడిబొడ్డున నడు స్తున్న మావల కేజీబీవీ పాఠశాల విద్యార్థులు సైతం ప్రాణ భయంతో గడుపుతున్నారు. విద్యార్థులకు తరగతులు, వసతిని పక్కనే ఉన్న మరో కొత్త భవనంలో నడుపుతు న్నా వారికి భోజన సౌకర్యాన్ని మాత్రం శిథిలావస్థకు చేరుకున్న పురాతన భవనంలో కల్పిస్తున్నారు. విద్యార్థుల వంటను అక్కడే వండి భోజనం చేసేలా ఏర్పాట్లు చేశారు. అయితే పురాతన భ వనం పెచ్చులూడి ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు బి క్కుకుబిక్కుమంటూ భోజనం చేసుకుని వచ్చేస్తు న్నారు. ● (ఆంధ్రజ్యోతి, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్)



శిథిలావస్థకు చేరిన పురాతన భవనం

సేవా పక్వాడ్ కార్యశాలలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 17న ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో రూరల్ మండల సేవా పక్వాడ్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 వరకు ప్రతీ మండల కేంద్రంలో పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రపంచ దేశాలకు భారత్‌ను ఆదర్శంగా నిలిపిన ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, సేవా పక్వాడ్ జిల్లా కన్వీనర్ మేడిసెమ్మె రాజు, నాయకులు ముత్యం రెడ్డి, జమాల్, అలివేలు మంగ, మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, నాయకులు ఆకుల కార్తీక్‌తో పాటు మండల నాయకులు పాల్గొన్నారు

ఆదర్శ బాలికల హాస్టల్‌కు రక్షణ కరువు



బోథ్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల భవనం

బోథ్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్‌కు రక్షణ కరువైంది. జిల్లా అధికారులు హాస్టల్‌పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. మండల కేంద్రం సమీపంలో ఉన్న ఈ హాస్టల్లో రాత్రిపూట వాచ్‌మెన్ లేకపోగా సీసీ కెమెరాలు సైతం లేకపోవడంతో హాస్టల్‌లో ఏం జరుగుతుందనే విషయం బ యట ప్రపంచానికి తెలియకుండా పోతుంది. అయితే గత రెండు రోజుల క్రితం హాస్టల్లోని విద్యార్థుల మధ్య చోటు చేసుకోవడంతో పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీంతో ప్రిన్సిపాల్ హాస్టల్‌లోకి వెళ్లి విచారణ చేపట్టగా కొంతమంది బాలికల వద్ద సెల్‌ఫోన్‌లో లభించినట్లు సమాచారం. దీంతో ప్రిన్సిపాల్ విద్యార్థినుల తల్లిదండ్రులను పిలిపించి సెల్‌ఫోన్ అప్పజెప్పినట్లు తెలిసింది. కాగా ఈ విషయమై ప్రిన్సిపాల్ అనురాధను వివరణ కోరగా జరిగిన సంఘటన విషయమై తాము విచారణ చేస్తామని ఒక్కో విద్యార్థిని పిలిచి విచారిస్తామన్నారు.

తడిలేదు.. పొడి లేదు


- ముురికి నీటి కుంటలోనే ఉండమ్ సెరిగేషన్ షెడ్
- పట్టించుకోని అధికారులు



ఉండమ్ గ్రామంలో గల సెరిగేషన్ షెడ్డులో మురికి నీరు నిండి అధ్వానంగా మారిన షెడ్డు

తలమడుగు, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): గ్రత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లోని చెత్తను సేకరించి తడి చెత్త, పొడి చెత్త వేరుగా చేసి సేంద్రియ ఎరువుల తయారుచేసి గ్రామపంచాయతీ ఆదాయం పెంచేందుకు ప్రతీ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన సెరిగేషన్ షెడ్డు, ఉన్నత అధికార పర్యవేక్షణ లోపంతో తడి, పొడి లేకుండా మురికి కుంటలోనే ఇరిగేషన్ షెడ్లు ఉన్నాయి. అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని పలు గ్రామపంచాయతీలో సేరిగేషన్ షెడ్లు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అధ్వానంగా మారాయి. కనీసం పంచాయతీ సెక్రటరీలు కూడా వాటిపై కన్నెత్తి చూడకపోవడంతో మరింత అధ్వానంగా మండలంలోని ఉండమ్ గ్రామంలో రోడ్డుపైనే ఉన్నా సెరిగేషన్ షెడ్డును పట్టించుకోకపోవడంతో చెత్తా, చెదారం మురికి నీరు నిండి రోగాలకు నిలయంగా మారింది. ఈ విషయమై గ్రామస్థులు పంచాయతీ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా అటు నుంచి వ్యవసాయ పొలాలకు ఇతర గ్రామాలకు వెళ్లేందుకు గ్రామస్థులు, ప్రయాణికులు వెళుతుండగా దుర్గంధమైన వాసనతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఉమ్మడం గ్రామంలోని సెరిగేషన్ షెడ్డును శుభ్రపరచి తడి చెత్త, పొడి చెత్త వేరుగా ఏర్పాటు చేసే సేంద్రియ ఎరువులు తయారుచేసి గ్రామ పంచాయతీకి ఆదాయం చేకూర్చేలా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

గుండెపోటు బాధితుల ప్రాణ రక్షణలో సీపీఆర్ కీలక పాత్ర



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న 108 మెడికల్ టెక్నీషియన్ పూజారి లక్ష్మణ్

భైంసా, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): హఠాత్తుగా గుండె ఆగిపోవడం, శ్వాస ఆడకపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితుల ప్రాణరక్షణలో సీపీఆర్ కీలక పాత్ర పోషిస్తుందని చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు కొత్తూర్ శంకర్, 108 అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్ పూజారి లక్ష్మణ్‌లు పేర్కొన్నారు. శనివారం భైంసాలోని వశిష్ఠ జూనియర్ కళాశాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఆధ్యాపక బృందానికి సీపీఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. గుండెపోటు బారిన పడ్డ బాధితులకు సీపీఆర్ పద్ధతిని అవలంభించి ప్రాణాలు కాపాడేందుకు వీలుంటుందని వివరించారు. శ్వాస అందక కుప్పకూలిన వారికి సీపీఆర్ ద్వారా కాపాడేందుకు గణనీయమైన అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ బొమ్మ ద్వారా సీపీఆర్ పద్ధతిపై అవగాహన కల్పించారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా బరంపూర్ కొండ

- మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు



బరంపూర్ వేంకటేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న రాథోడ్ బాపూరావు

తలమడుగు, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): అదిలాబాద్ జిల్లాలోని తలమడుగు మండలం బరంపూర్ కొండపై స్వయంభుగా వెలసిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దినం దినం అభివృద్ధి చెందుతూ తెలంగాణ తిరుపతిగా ఆధ్యాత్మిక కేంద్రంగా బరంపూర్ ఆలయం అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా ఆలయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపరిచేందుకు కట్టుబడి ఉందన్నారు అంతేకాకుండా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ప్రత్యేక నిధులతో అభివృద్ధి పరుచుకోవాలనీ కోరారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బరంపూర్ గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి దంపతులు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాకుండా కుచలాపూర్ గ్రామానికి చెందిన 20 మంది మహిళలు ప్రత్యేక సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహారాష్ట్ర జిల్లా నాలుమూలల నుంచి వేలాది మంది భక్తుడు తరలి వచ్చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో ఆలయ కమిటీ అధ్యక్షులు కేదారేశ్వర రెడ్డి, సహకార సంఘం ఛైర్మన్ దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి గోక గణేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాపన్న, కమిటీ సభ్యులు బరకం మల్లేష్, ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, సాయి, భక్తులు పాల్గొన్నారు.

సొమ్ము ఒకరిది.. సోకు మరొకరిది



సిరికొండలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

సిరికొండ రూరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల క్రితం మండలంలో బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ జాదవ్ డీజేలు పెట్టి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పలు అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేసి వెళ్లారు. అలాగే మూడు నెలల క్రితం సిరికొండకు వచ్చి ఎస్సీ సబ్ ప్లాన్ కింద కొబ్బరికాయలు కొట్టి అంగన్‌వాడీ భవనానికి కూడా భూమి పూజ చేశారు. కానీ ఆ పనులు ఇప్పటి వరకు మొదలు పెట్టలేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పనులకు నిధులిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమైతే ఆ పనులను బీఆర్ఎస్ పార్టీ మంజూరు చేసినట్లు అంగరంగ వైభవంగా డీజేలు పెట్టి మరి ఊరంతా తిరుగుతూ పనులను ప్రారంభించడం విడ్డూరంగా ఉందన్నారు. మూణ్నెళ్ల క్రితం భూమి పూజ చేసిన అంగన్‌వాడీ భవన నిర్మాణం పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదని, అయితే రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఒక కోటి 20 లక్షల పనులను ఎప్పుడు ప్రారంభిస్తారో తెలపాలని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. సిరికొండ గ్రామంలో 20 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అయితే తామే ఆ ఇళ్లు మంజూరు చేశామంటూ బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, మాజీ జడ్పీటీసీ కుమ్ర చంద్రకళ రఘురాం, మాజీ ఎంపీటీసీ మాధవ్ పటేల్, ఏఎంసీ డైరెక్టర్ ప్రకాష్, నాయకులు షేక్ ఇమామ్ రాజు, కంచం లక్ష్మణ్ , ఈశ్వర్, రషీద్, జెల్ల సతీష్, బొ డ్డు దత్తు, సాజిద్ పాల్గొన్నారు.

చెట్ల మధ్యలో కనిపించని సిగ్నల్



చెట్టు మధ్యలో ఉన్న ఏర్పడని బ్లింకింగ్ సిగ్నల్



నిర్మల్ రూరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ నుంచి ఖానాపూర్ వెళ్లే జాతీయ రహదారిపై పట్టణంలోని శాస్త్రీనగర్ మారెమ్మ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన బ్లింకింగ్ రెడ్ సిగ్నల్‌ను డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన చెట్ల కొమ్మలు కమ్మేశాయి. ఇక్కడే ఏఎన్ రెడ్డి కాలనీకి వెళ్లే యూటర్న్ ఉంది. వాహన చోదకులు అక్కడ ఉన్న కొద్దిపాటి మూలమలుపును అంచనా వేయలేకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాల్లో వాహనదారులు మృతి చెందిన ఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటిని తొలగించాల్సిన అవసరం ఉంది.

అధిక వర్షాలతో పత్తిపంటకు తెగుళ్లు

- దిగుబడులు తగ్గే అవకాశం ఉందని రైతుల ఆందోళన
- ఇప్పటికే రెట్టింపు అయిన పెట్టుబడులు
- అందని ప్రభుత్వ పరిహారం



కల్లూరు సమీపంలో ఆకులు ఎర్రబారిన పత్తి పంట



అధిక వర్షాలకు పూత, కాత తక్కువ వస్తున్న పత్తి పంట


కుంటాల, సెప్టెంబర్, 13 (ఆంధ్రజ్యోతి): రైతన్న బతుకు ములిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ఉంది. ప్రతియేటా అతివృష్టి, అనావృష్టిలతో రైతులు నష్టాల పాలవుతూనే ఉన్నారు. అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం అందడం లేదు. గత రబీ సీజన్‌లో రైతన్న పంటలు కోత దశలోనే, నిరవధికంగా వర్షాలు కురియడంతో చాలా రైతుల యొక్క నువ్వు పంట కల్లాల్లోనే తడిసి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లగా వరి కల్లాల్లో తడిసి ముద్ద కాగా కొనుగోలు కేంద్రాల్లో, రైస్ మిల్లర్లు ఇష్టారీతిన రైతులు వారు అడిగినంత కోతకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొనగా వర్షాకాలం ప్రారంభంలో సకాలంలో వర్షాలు కురియకపోవడంతో పత్తి, సోయా, తదితర పంటలను రైతులు రెండు సార్లు విత్తుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో విత్తనాల కొనుగోలుకు రెట్టింపు ఖర్చయింది. ఇదంతా ఒకటైతే ప్రస్తుతం గత 15 రోజుల పాటు నిరవధికంగా వర్షాలు కురవడం, ఒక వారం తర్వాత మళ్లీ వర్షాలు కురియడంతో పత్తి పంటలో ఆకులు ఎరుపు రంగుగా మారుతున్నాయి. దీంతో పంటలో దిగుబడులు తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. నివారణ కోసం ఇప్పటికే పురుగు మందు పిచికారి ఖర్చు రెట్టింపు అయిందని గంపెడు ఆశతో పత్తి పంటలో అధిక దిగుబడులు సాధిద్దామని పంట సాగు చేసిన రైతన్నలకు ఈ తెగుళ్ల మానసిక వేదనకు గురిచేస్తున్నాయి. ఆకుల ఎర్రబారి పూత, కాత తగ్గడమే కాకుండా పత్తి పంట ఎండిపోయే అవకాశం ఉందని, ప్రస్తుతం పత్తి పంటలు ఒక్కో చెట్టుకు 10 కాయలు కూడా లేవని దీంతో దిగుబడులు పూర్తిగా తగ్గి పెట్టుబడులు ఎలా నిండుతాయోనని రైతులకు ఆందోళనకు గురవుతున్నారు. ఒకపక్క ఇటీవల భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్నప్పటికి 20 రోజులు గడిచినా ఇప్పటికి ప్రభుత్వం నుండి ఎలాంటి సాయం అందలేదు. దీంతో తమను ఆదుకునే నాథుడు కరువయ్యాడని ఆందోళనకు గురవుతున్నారు.

నాసిరకం ఇటుకలు

- నత్తనడకన కలెక్టరేట్ నిర్మాణ పనులు

ఆదిలాబాద్‌లోని బట్టి సావర్గాం శివారులో నూతనంగా నిర్మిస్తున్న కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఇటీవల పాత భవనంపై అంతస్తు కూలడంతో ప్రస్తుతం అందరి దృష్టి కొత్త భవన నిర్మాణంపై పడింది. భవన నిర్మాణంలో నాసిరకం ఇటుకలు వినియోగిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. కింద పడితే విరిగిపోతున్న ఇటుకలను వినియోగిస్తూ గోడలు కడుతున్నారు. నిజాం కాలం నాటి భవనం దాదాపు ఎనభై సంవత్సరాలకు పైగా సేవలందించగా ప్రస్తుతం నిర్మిస్తున్న భవనానికి సంబంధించి నాణ్యత ప్రమాణాలపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

● (ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్)







నాసిరకం ఇటుకలతో కడుతున్న కొత్త కలెక్టరేట్ గోడలు

అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిక



గంగామణికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గజేందర్

నేరడిగొండ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో నేరడిగొండ మండలంలోని బుద్ధికొండ తాజా మాజీ సర్పంచ్ గంగామణి స్వామికి శనివారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆడే గజేందర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ గంగమణి స్వామి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు సర్పంచుగా పనిచేసిన ఒక డబుల్ బెడ్రూం ఇళ్లు గాని ఇప్పియ్య లేకపోయాను, బీఆర్ఎస్ పాలనలో బాకీలు అయినం తప్ప గ్రామాన్ని అభివృద్ధి చేయలేకపోయాం. నేను బిఆర్ఎస్ సర్పంచ్ అయిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా ఆడే గజేందర్ నాకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి మా గ్రామానికి నిధులు, ఇళ్ళు మంజూరు చేస్తూ ఆదర్శంగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం పాలన చూసి, కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ నాయకత్వంలో మా గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆడే వసంతరావు, ఆత్మ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నారాయణ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, కళ్లెం నారాయణ రెడ్డి, మంగలి లక్ష్మణ్, ఏలేటి లక్ష్మారెడ్డి, ఏలేటి మోహన్ రెడ్డి,గొల్ల నారాయణ, లక్ష్మీ నారాయణ గౌడ్, ఏనుగు రమేష్ రెడ్డి, అ లక్ష్మారెడ్డి, పెదరెడ్డి, అంజయ్య, బొజ్జ సాయన్న, కురుమే మహేందర్, సద్దాం, తదితరులున్నారు.

వంజరి సంఘం సమస్యల పరిష్కారానికి కృషి

వంజరి సంఘం సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానని ఆడే గజేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో బోథ్ పట్టణ వంజరి సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలను, ముఖ్యంగా కమ్యూనిటీ హాల్, బోర్ వెల్ వేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆడే గజేందర్ ముందుగా బోర్ వేయిస్తానని, తప్పకుండా నిధులు మంజూరు చేస్తా అని హామీ ఇచ్చారు. ఏ సమస్య ఉన్న తనకు తన దృష్టికి తీసుకరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వంజరి సంఘం అధ్యక్షులు కర్నె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దొనగిరి రాజు, కరిపే మల్లేష్ కోశాధికారి దొనగిరి చరణ్, ఉపాధ్యక్షులు కానుకంటి రమేష్, గౌరవ అధ్యక్షుడు నామెడ శేఖర్, వినోద్ నారాయణ రవి, సంతోష్ రామ్, చందర్ ధాత్రిక చిట్టమ్మ, శ్రీలత భాగ్యలక్ష్మి వనిత మల్లేష్ విజయ్ రమేష్ సంఘం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

సొంత నిధులతో రోడ్లు మరమ్మతులు

- సామాజిక సేవకుడికి గ్రామస్థుల సన్మానం

బోథ్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ మండలంలోని దన్నూరు గ్రామ ప్రజల విన్నపం మేరకు గ్రామంలో గుంతల మయమైన రోడ్లపై ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఏర్పడిన గుంతలను తమ సొంత నిధులతో పూడ్చి వేయించారు. వర్షాల వల్ల గ్రామంలోని రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు కావడంతో విషయాన్ని కొందరు ఉమేష్ దృష్టికి తీసుకురావడంతో గుంతలన్నింటిని పూడ్చి వేయించారు. దీంతో ఆయన చేసిన సేవలను గుర్తించి గ్రామ పెద్దలు ఉమేష్‌ను సన్మానించారు.



గుంతలమయమైన రోడ్డుపై ఎర్ర మొరం పోయిస్తున్న సామాజిక సేవకుడు, గ్రామస్థులు



'షెడ్యూల్ కులాల అభివృద్ధికి కృషి చేయండి'



పూలమొక్కను అందజేస్తున్న అధికారి

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కామారెడ్డి జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న టి. దయానంద్ బదిలీపై నిర్మల్ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కలెక్టరేట్‌లో కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పూలమొక్కను అందజేశారు. దయానంద్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్, క్రమశిక్షణతో పనిచేస్తూ షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, మరింత మందికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు.

తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన సంధ్యారాణి



బాధ్యతలు తీసుకుంటున్న సంధ్యారాణి

సారంగాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండల తహసీల్దార్‌గా నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన శ్రీదేవి కలెక్టర్ కార్యాలయానికి బదిలీ కాగా శనివారం కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహించిన సంధ్యారాణి సారంగాపూర్ మండల తహసీల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టారు.

రాజీ మార్గంతో ఇరువర్గాలకు న్యాయం

- హైకోర్టు న్యాయాధికారి శ్యామ్ కోశి
- నిర్మల్‌లో 13వ జాతీయ లోక్ అదాలత్



కార్యక్రమంలో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయాధికారి శ్యామ్ కోశి

నిర్మల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కోర్టు కేసుల పరిష్కారం కోసం 13వ జాతీయ లోక్‌అదాలత్ గొప్ప అవకాశం అని రాష్ట్ర హైకోర్టు న్యాయాధికారి శ్యామ్‌కోశి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్ల భవనంలో జరిగిన 13 జాతీయ లోక్‌అదాలత్ సేవల కమ్యూనిటీ వీడియేషన్ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయాధికారి మాట్లాడుతూ... కోర్టుకేసుల్లో రాజీ మార్గాల ద్వారా ఇరువర్గాలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంతో పాటు కక్షిదారులు ప్రశాంతంగా జీవించవచ్చని సూచించారు. గౌరవఅతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయాధికారి సుజన కళాసికం మాట్లాడుతూ... ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు లోక్‌అదాలత్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తోందన్నారు. వరకట్నం, గృహహింస, చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు వంటి కేసులు తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎస్.శ్రీవాణి మాట్లాడుతూ... న్యాయవాదులు ప్రజలకు లోక్‌అదాలత్ గురించి అవగాహన కల్పించి, వారిని కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రిమినల్, సివిల్‌కేసులు, భూ వివాదాలు, కుటుంబతగాదాలు, ఆస్తి గొడవలు తదితర కేసులను లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ... లోక్‌అదాలత్ సేవలు కోర్టులపై భారాన్ని తగ్గించడమే కాకుండా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు పరిష్కారం చూపుతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది కేసులు ఈ విధానం ద్వారా సులభంగా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కేసులను ఉపసంహరించుకున్న వారికి న్యాయాధికారులు, కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయాధికారి అభినందనలు తెలిపారు. పలు కేసుల్లో బాధితులకు మంజూరైన నష్టపరిహారం చెక్కులు, అటవీ జంతువుల దాడిలో నష్టపోయిన వారికి పరిహారం చెక్కులు అందజేశారు. అనంతరం అతిథులను సన్మానించారు. అంతకుముందు జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయాధికారి అటవీశాఖ వసతి గృహంలో కలెక్టర్, ఎస్పీలు పూలమొక్కలతో స్వాగతం పలికారు. పోలీసులు గౌరవవందనం సమర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యుడు పంచాక్షరి, డీఎల్ఎస్ఏ సెక్రటరీ రాధిక, ఎస్పీ జానకి షర్మిల, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, కోర్టు అధికారులు, న్యాయవాదులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి దేవీ నవరాత్రోత్సవాలు

- వాల్‌పోస్టర్ విడుదల చేసిన దేవాదాయ శాఖ మంత్రి



నవరాత్రి ఉత్సవాల పోస్టర్లను విడుదల చేస్తున్న మంత్రి

బాసర, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతీ అమ్మవారి క్షేత్రంలో అత్యంత వైభవంగా జరగబోయే దేవీనవరాత్రి ఉత్సవాలు ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. శనివారం హైదరాబాద్‌లో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నవరాత్రి ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులకు పలు సూచనలు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే రామరావుపాటిల్ వాల్‌పోస్టర్‌ను విడుదల చేసి అమ్మవారి భక్తులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కే.అంజనాదేవి, ఏఈవో సుదర్శన్‌గౌడ్, దేవస్థాన ప్రధానార్చకులు సంజీవ్, వేద పండితులు నవీన్‌శర్మలున్నారు.

ట్రిపుల్ ఐటీలో ఆరోగ్యశ్రేయస్సు వారోత్సవాలు



ఆరోగ్య శ్రేయస్సు వారోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు

బాసర, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఆర్జీయూకేటీ బాసరలో సోమవారం ప్రారంభమైన ఆరోగ్యశ్రేయస్సు వారోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమాన్ని వీసీ గోవర్ధన్, ఓఎస్‌డీ మురళీదర్శన్‌లు ప్రారంభించారు. మొదటిరోజు సాకారాత్మక కుడ్యంలో భాగంగా కవితారచన, రెండోరోజు పిల్లల చేత వ్యాసరచనలు, మూడోరోజు మానసిక ఆరోగ్యోన్నతి నడక వెల్‌నెస్ ప్రమోషన్‌లో భాగంగా బాలికల వసతి గృహాల దగ్గర కొవ్వొత్తుల ప్రదర్శన, నాలుగవ రోజు పిల్లల్లో ఉన్న సమస్యలు తెలుసుకోవడానికి కార్యక్రమం చేపట్టారు.

ఆర్‌టీసీ అద్దె బస్సులతో...

ప్రయాణికుల అగచాట్లు

- కండీషన్‌లో లేక మార్గమధ్యలో నిలిచిపోతున్న బస్సులు
- బస్సుల మొరాయింపుతో పెరుగుతున్న సమస్యలు



నిజామాబాద్ రూట్‌లో మార్గమధ్యలో నిలిచిపోయిన ఆర్‌టీసీ అద్దె బస్సు

భైంసా, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ అధికార యంత్రాంగం అవలంబిస్తున్న లోపభూయిష్టమైన నిర్వహణ వ్యవస్థతో ఇక్కడి ప్రాంత ప్రయాణికులు అగచాట్ల పాలవుతున్నారు. నిర్వహణాలోపంతో అద్దెబస్సులు మార్గమధ్యలో మొరాయించి నిలిచిపోతుండడంతో ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు జోరుగా కురుస్తుండడంతో పాటు అక్కడక్కడ పిడుగులు పడుతున్న నేపథ్యంలో బస్సులు మార్గ మధ్యలో నిలిచిపోతుండడంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. డిపో అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా సమస్యలు పెరుగుతున్నాయనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. భైంసా బస్సు డిపోపరిధిలో 47 అద్దెబస్సులు, 28 సంస్థ బస్సులు కలిపి మొత్తం 75 బస్సులున్నాయి. అద్దెబస్సుల నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రయాణికులు అగచాట్ల పాలు కావాల్సి వస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డిపో పరిధిలోని 47 అద్దెబస్సుల్లో నిత్యం ఏదో ఒకచోట ఒకటి నుంచి రెండుబస్సులు మార్గమధ్యలో నిలిచిపోతున్నాయనే విమర్శలున్నాయి. శనివారం డిపో పరిధిలోని అద్దె బస్సు ఒక టి ఉదయం 12 గంటలకు ఇక్కడి బస్టాండ్ నుంచి నిజామాబాద్‌కు బయలుదేరి మార్గంలోని దేగాం-తరోడా గ్రామాల మధ్యలో మొరాయించి నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు బస్సుదిగి మరో బస్సు కోసం అర్ధగంటకు పైగా సమయం నిరీక్షించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డా యి. ఇదే సమయంలో వాతవరణమంతా మబ్బులతో కమ్ముకొని ఉండడంతో వర్షం కురుస్తుందనే బెంగతో ప్రయాణీలు అవస్థల పాలయ్యారు. తప్పనిసరి పరిస్థితుల్లో కొంత మంది ప్రయాణికులు రోడ్డు మార్గం మీదుగా వెలుతున్న ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి అక్కడి నుంచి తమ గమ్యస్థానాలకు తరలిపోయారు. ఆర్‌టీసీ ఉన్నతాధికారులు భైంసా బస్సుడిపో నిర్వహణ వ్యవస్థను మెరుగుపరచి తమ సమస్యలను తొలగించాలని ప్రయాణికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

పత్తి చేనులో పని చేస్తుండగా

వివాహితపై హత్యాయత్నం?

- కడెం మండలం మారుమూల గ్రామంలో ఘటన
- బైక్‌పై వచ్చిన దుండగులు
- పురుగుల మందు తాగించారని ప్రచారం
- అపస్మారక స్థితిలోకి బాధితురాలు స్వాతి
- రిమ్స్‌కు తరలింపు



ఆదిలాబాద్ రిమ్స్‌లో చికిత్స పొందుతున్న స్వాతి

ఖానాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కడెం మండలంలోని అల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల మారుమూల గిరిజన గ్రామమైన పాలరేగడిలో శనివారం చోటు చేసుకున్న ఓ ఘటన కలకలం రేపుతోంది. పత్తి చేనులో ప చేస్తుండగా ఆక్రే స్వాతి అనే మహిళపై ముగ్గురు దుండగులు హత్యాయత్నానికి పాల్పడ్డారని ప్రచారం జరుగుతోంది. పాత గొడవలను దృష్టిలో ఉంచుకొని సదరు మహిళపై దాడి చేసి బలవంతంగా పురుగుల మందును తాగించారని చెబుతున్నారు. అపస్మారక స్థితిలో ఉన్న స్వాతిని హుటాహుటిన కుటుంబ సభ్యులు ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ స్వాతిని పరీక్షించిన వైద్యులు ఆమెను ఆదిలాబాద్ రిమ్స్‌కు రిఫర్ చేసినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం స్వాతి ఆదిలాబాద్ రిమ్స్‌లో చికిత్స పొందుతోంది. కాగా ఈ విషయమై కడెం ఎస్సై సాయికిరణ్‌ను వివరణ కోరగా స్వాతి అపస్మారక స్థితిలో ఆదిలాబాద్ రిమ్స్‌లో చికిత్స పొందుతున్న మాట వాస్తవమేనని పేర్కొన్నారు. కాని జరిగిన ఘటనపై ఇంకా ఎటువంటి స్పష్టత రాలేదని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఘటనాస్థలాన్ని శనివారం రాత్రి ఎస్సై సాయికిరణ్ సహా కడెం పోలీసులు పరిశీలించారు. జరిగిన ఘటనపై విభిన్న కథనాలు ప్రచారంలో ఉండడంతో ఏం జరిగిందనే దానిపై స్పష్టత రావాల్సి ఉందని ఎస్సై సాయికిరణ్ తెలిపారు.

గెలుపే ధ్యేయంగా కృషి చేయాలి



బీజేపీ సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షులు కాలువ నరేష్

సారంగాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కాల్వనరేష్ అన్నారు. శనివారం మండలంలో గల ఓ ఫంక్షన్‌హాల్‌లో మండల బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 17న దేశప్రధాని నరేంద్రమోడి పుట్టినరోజు వేడుకలను నిర్వహించి అక్టోబర్ రెండోతేది వరకు ప్రతిరోజు గ్రామాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. దీంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపు కోసం గ్రామాలలో ప్రతిరోజు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను వివరించాలని పేర్కొన్నారు. అనంతరం పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సమావేశ కార్యక్రమానికి బీజేపీ నాయకులు కరిపే విలాస్, రామ్ శంకర్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, ఎల్లన్న, గంగారెడ్డి, చంద్రప్రకాష్‌గౌడ్, వీరయ్య, తిరుమల చారిలతో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న ఎంఈవో

కుంటాల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కుంటాలలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో ముత్యం పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఎంతో విలువైందని ఒక ఓటు కొందరి జీవితాలను తలకిందులుగా చేస్తుందని, యువకులు తప్పనిసరిగా ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా ఓటు హక్కు గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ మోడల్ పాఠశాలలో ఉన్నటువంటి 342 మంది విద్యార్థినిలు, 403 మంది విద్యార్థులకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ప్రిన్సిపాల్ రాజు ఓటు హక్కు గురించి అవగాహన కల్పించారు.

నానో యూరియాతో అధిక దిగుబడులు



వరి క్షేత్రాన్ని పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి

సోన్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గంజాల్ గ్రామ శివారులో గల వరి క్షేత్రంలో మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నానో యూరియా పిచికారి చేసిన వరిపంట పొలాలను ఆయన పరిశీలించారు. రైతులు మొదటి దఫా గ్రాన్యూల్ యూరియా వాడిన తరువాత రెండోదఫాలో నానో యూరియా పిచికారి చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. వరి పంటలో అక్కడక్కడ బ్యాక్టీరియా, ఎండు తెగుళ్ల ఆశించిందన్నారు. దాని నివారణకు నత్రజని వాడటం తాత్కాలికంగా నిలిపివేసి పొటాష్ వాడాలని తెలిపారు. అలాగే ప్లాంతోమైసిన్, కాపర్ ఆక్సిక్లోరైడ్ పిచికారి చేయాలన్నారు. రైతులు పోశెట్టి, ముత్యం తదితరులున్నారు.

దొంగల చేతివాటం

- ఖానాపూర్‌కు చెందిన మహిళ పర్సు కొట్టేసిన దొంగలు
- ప్రయాణ ప్రాంగణంలో కొరవడిన నిఘా
- కనీసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడంపై పలువురు ప్రయాణికుల ఆగ్రహం



ఖానాపూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో కంట్రోలర్ నుంచివివరాలు సేకరిస్తున్న పోలీసులు

ఖానాపూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : వివరాల్లోకి వెళ్తే ప్రయాణికులు తెలిపిన కథనం ప్రకారం ఖానాపూర్‌కు చెందిన భాగ్యలక్ష్మి అనే మహిళ మంచిర్యాల బస్సు రాగానే బస్సు ఎక్కేందుకు వెళ్లింది. బస్సు డోర్ వద్ద మహిళలు ఎక్కువగా ఉన్నారు. అదే సమయంలో సదరు మహిళ బస్సు ఎక్కేందుకు బస్సు డోర్ వద్దకు వెళ్లింది. అదే సమయంలో భాగ్యలక్ష్మి హ్యాండ్ బ్యాగ్ లోంచి దొంగలు పర్సు కాజేశారు. ఆ పర్సులో రూ.3,000ల నగదు, ఆధార్ కార్డు ఉన్నట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువగా మహిళలు గుమిగూడి ఉండడంతో ఇది ఖచ్చితంగా మహిళా దొంగల పని అయి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలాన్ని ఖానాపూర్ ఎస్సై రాహుల్ సహా పోలీసుల బృందం పరిశీలించారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్‌కు చెందిన ఓ ఇద్దరు మహిళలపై అనుమానం ఉన్నట్లు ప్రయాణికులు తెలిపారని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు.

ఆర్టీసీ అధికారుల తీరుపై ఆగ్రహం...

ఖానాపూర్ బస్టాండ్‌లో తరచు దొంగతనాలు జరుగుతూ ఉండటం పట్ల ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఆగస్టు నాలుగవ తేదీన ఖానాపూర్ ప్రయాణ ప్రాంగణంలో ఇద్దరు మహిళల నుంచి నగదు ఎత్తుకెళ్లారు. కాగా తాజాగా శనివారం ఖానాపూర్‌కు చెందిన భాగ్యలక్ష్మి అనే మహిళ హ్యాండ్ బ్యాగ్ నుంచి పర్సును దొంగలించి రూ.3,000ల నగదు, ఆధార్ కార్డును అపహరించడంతో ఖానాపూర్ బస్టాండ్‌కు వచ్చేందుకు మహిళలు భయపడుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో కనీసం సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఖానాపూర్ బస్టాండ్ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టేలా చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కొన్ని రోజుల వ్యవధిలోనే ఖానాపూర్ బస్టాండ్‌లో రెండు చోరీలు జరగడం స్థానికంగా కలకలం రేపుతోంది.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- మాజీ మంత్రి అల్లోల్ల, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిపై ఆరోపణలు సరికాదు
- కాంగ్రెస్ ప్రతినిధుల వెల్లడి



సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ ప్రతినిధులు

భైంసా, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి అల్లోల్ల, మాజీఎమ్మెల్యే విఠల్‌రెడ్డిపై బీజేపీ ప్రతినిధులు అర్థరహిత ఆరోపణలు, విమర్శలకు పాల్పడటం సరికాదని ముథోల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రతినిధులు అన్నారు. శనివారం భైంసాలోని పార్టీ కార్యాలయంలో కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్, భైంసా మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఫారుఖ్‌అహ్మద్, మిర్జాపూర్ సొసైటీ చైర్మన్ అమెడ దేవేందర్ రెడ్డి, మాజీఎంపీపీ బాశెట్టి రాజన్న, ఆత్మకమిటీ మాజీచైర్మన్ పోతారెడ్డి, ప్రతినిధులు చొండి రాజేశ్వర్, వెంకటేష్‌లతో పాటు పలువురు ప్రతినిధులు సమావేశం నిర్వహించి మాట్లాడారు. మాజీ మంత్రి అల్లోల్ల, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిలు అధికార దాహం, దర్పణం కోసం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారని ఆరోపించడం ఎంతవరకు సబబని ప్రశించారు. తమ తమ ప్రాంతవాసుల సంక్షేమం, ప్రగతిని దృష్టిలో పెట్టుకొని వారిరువురు ముందుకు సాగుతున్నారని వెల్లడించారు. ముథోల్ ఎమ్మెల్యే రామారావ్ పాటిల్ పదవీకాంక్షతో ఎన్ని పార్టీలు మారారో బీజేపీ ప్రతినిధులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. టీడీపీతో రాజకీయ ప్రస్థానం మొదలెట్టిన ఎమ్మెల్యే రామరావ్ పాటిల్ అనతి కాలంలోనే బీఆర్ఎస్, కాంగ్రెస్ తదుపరి బీజేపీలో చేరి టికెట్ దక్కించుకోవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బాసర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందన్నారు. పుష్కరాల సమయం నాటికి ప్రగతితో బాసర రూపురేఖలు మార్చే దిశగా ముఖ్యమంత్రి ప్రణాళికబద్ధంగా చర్యలు చేపడుతున్నారని వివరించారు. బాసరపై ఎమ్మెల్యే రామరావ్ పాటిల్, బీజేపీ ప్రతినిధులకు చిత్తశుద్ధి ఉంటే అమ్మవారి క్షేత్రాన్ని ప్రసాద్ పథకంలో చేర్పించి నిధుల మంజూరికి కృషి చేయాలన్నారు.